క్లుప్తంగా

అన్నదానం



జనగామ: రంజాన్ పండుగ పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని దాదాజీ క్లీనిక్ డాక్టర్ వలి, సయ్యద్ అబ్దుల్ అజీజ్, సయ్యద్ రెహాన్ ఆధ్వర్యంలో గురువారం వర్ధన్ అనాథాశ్రమంలో పిల్లలకు బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ప్రతినిధి జోగు భాస్కర్, నోముల మహేష్, స్టాలిన్, జోగు ఉదయ్, సాయి, నరేంద్ర పవన్, దిలీప్, మను, నలిన్, ప్రశాంత్, అభినంద్ తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం



దేవరుప్పుల: పేదలకు సంజీవనిలా దోహదపడుతున్న 108 అంబులెన్స్‌లో సిబ్బంది తోడ్పాటుతో సాధారణ ప్రసవంలో ఓ గిరిజన మహిళ పండంటి మగశిశువుకు జన్మనిచ్చింది. గురువారం మండలంలోని ధర్మగడ్డతండాకు చెందిన మూడు ప్రవళికను రెండో కాన్పు కోసం అంబులెన్స్‌లో జనగామకు తరలిస్తుండగా వైద్యసిబ్బంది టెక్నీషియన్ బిల్లా రాజు, పైలట్ ఎం.రమేష్ సమయస్ఫూర్తి చికిత్సతో నెల్లుట్ల వంతెన వద్ద సాధారణ ప్రసవంలో మగశిశువుకు జన్మనిచ్చింది. అనంతరం చంపక్‌హిల్స్ ఎంసీహెచ్‌లో తదుపరి చికిత్సల కోసం చేర్చారు. సాధారణ కాన్పు అయ్యేలా వైద్యసేవలు అందించిన సిబ్బందిని తండావాసులు అభినందించారు.

కొలతల ప్రకారం పనులు చేయాలి

కొడకండ్ల: ఉపాధి హామీ కూలీలు కొలతల ప్రకారం పనులు చేయడం ద్వారా సరైన కూలి లభిస్తుందని ఏపీఓ నరిగే కుమారస్వామి సూచించారు. గురువారం ఏడునూతులలో చెరువు పూడికతీత పనిని ఆయన పరిశీలించి కూలీలకు సూచనలు చేశారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పనిచేయాలని, రూ.300 కూలి పడే విధంగా కొలతల గురించి ఏపీఓ అవగాహన కల్పించి కూలీలకు నీడ వసతి, మంచినీరు, ఫస్ట్‌ఎయిడ్ బాక్స్‌లు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సందుల వెంకన్న, మేట్లు కూలీలు పాల్గొన్నారు.

పరామర్శ

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ఇటీవల మృతిచెందిన లింగన బోయిన(పెద్దల) సోమయ్య కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం పరామర్శించారు. సోమయ్య మృతిపట్ల ప్రగాఢ సంతాపం తెలిపారు. అదేవిధంగా మండలంలోని పాంనూర్ గ్రామానికి చెందిన ఇనుగాల వీరారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వీరారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట నాయకులు బెలిదె వెంకన్న, కోతి రాములు, రజాక్‌యాదవ్, బూర్ల శంకర్, సంపత్‌రెడ్డి, ఒగ్గు రాజు, మండపురం ఎల్లగౌడ్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: మండలంలోని కట్కూర్ గ్రామంలో గుజ్జుల కనుకయ్య మృతి చెందాడు. కాగా బాధిత సభ్యులను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన నాయకుడు నల్లనాగుల వెంకటాచారి గురువారం పరామర్శించి రూ. 5వేలసాయం అందజేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట నర్సింహులు, బొజ్జ వెంకటేష్, గొడుగు కమలాకర్, బోయ సతీష్, వెంకటేష ప్రవీణ్ ఉన్నారు.

బియ్యం అందజేత..

మండలంలోని కట్కూర్ గ్రామంలో కుకునూరుపల్లి లచ్చవ్వ మృతి చెందింది. కాగా బాధిత కుటుంబ సభ్యులకు గ్రామ మాజీ సర్పంచ్ మూసిని సునీతరాజుగౌడ్ 50 కిలోల బియ్యాన్ని గురువారం అందజేశారు.

కొడకండ్లలో..

కొడకండ్ల: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సున్నపు వెంకన్న కుటుంబాన్ని గురువారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు రవీందర్, రమేష్, చంద్రయ్య, వెంకన్న, మనోహర్, ఉప్పలయ్య, రవిందర్, శ్రీకాంత్, సతీష్, దేవేందర్, సైదులు, కృష్ణ ఉన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

జఫర్‌గఢ్: మండల కేంద్రమైన జఫర్‌గఢ్ గ్రామానికి చెందిన సంగ లక్ష్మి (75) కాలిన గాయాలతో ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. స్థానిక ఎస్సై రవియాదవ్ తెలిపిన వివరాల ప్రకారం.. జఫర్‌గఢ్‌కు చెందిన సంగ లక్ష్మి మార్చి 21న ఇంట్లో దేవుడికి హారతి ఇస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని శరీరం కాలిపోయి తీవ్రంగా గాయపడింది. దీంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న లక్ష్మి మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గురువారం శవపంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



జనగామ: ప్రార్థనకు వస్తున్న చిన్నారులు



జనగామ: పాయసం అందిస్తున్న ఏసీపీ అంకిత్‌కుమార్



స్టేషన్‌ఘన్‌పూర్: వేడుకల్లో ముస్లింలు

ఘనంగా రంజాన్ వేడుకలు

జిల్లా వ్యాప్తంగా రంజాన్ పండుగను ముస్లింలు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేసిన ముస్లింలు పవిత్ర రంజాన్ పర్వదినాన ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నమాజ్ అనంతరం ముస్లింలు ఒకరికొకరు ఈద్‌ముబారక్ తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో ముస్లింలు, నాయకులు, చిన్నారులు పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



స్టేషన్‌ఘన్‌పూర్: ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



జనగామ: సెల్ఫీ తీసుకుంటున్నచిన్నారులు



స్టేషన్‌ఘన్‌పూర్: ఈద్గాలో ప్రార్థనలు చేయిస్తున్న ఇమామ్



చిల్పూరు: ముస్లింలతో సింగపురం ఇందిర



రఘునాథపల్లి: ఫతేషాపూర్‌లో..



నర్మెటలో..



రఘునాథపల్లి: అలాయ్ బలాయ్



పాలకుర్తిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



లింగాలఘణపురం: గుమ్మడవెల్లిలో..

కొడకండ్లలో..





జఫర్‌గఢ్‌లో..



చిల్పూరు: రాజవరంలో..



జనగామ: ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న రాజకీయ పార్టీల నాయకులు



బచ్చన్నపేటలో..



దేవరుప్పుల: కామారెడ్డిగూడెంలో..

రేపు నవగ్రహ ప్రతిష్ఠాపన



ప్రారంభోత్సవానికి ముస్తాబైన మండపం

కొడకండ్ల: మండలంలోని ఏడునూతుల గ్రామంలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో 13, 14, 15 తేదీల్లో కల్యాణ మండపం ప్రారంభోత్సవం, నవగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు కార్య నిర్వాహకుడు పాము లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం నిత్య ఆరాధన, సుదర్శన హోమం, సంప్రోక్షణ అనంతరం మండపం ప్రారంభోత్సవం, ఆదివారం గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహాలకు జలాభిషేకం, సోమవారం ఉదయం 9 గంటలకు నవగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమాలకు సహకరించిన దాతలు నెల్లుట్ల కరుణ–సుధాకర్‌రావు దంపతులతో పాటు వసంత–రాంకిషన్‌రావు, వసుంధర–గోపాల్‌రావు, లక్ష్మి–రమేష్‌రావులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

'బీజేపీకి గుణపాఠం చెప్పాలి'



నర్మెట: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పి సీపీఎంను గెలిపించి భువనగిరి కోటపై ఎర్రజెండాను ఎగరవేయాలని భువనగిరి పార్లమెంట్ నర్మెట, తరిగొప్పుల ఉమ్మడి మండలాల ఇన్‌చార్జ్ ధర్మ భిక్షం అన్నారు. మండలకేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగం మార్చాలని కుట్ర చేస్తున్న బీజేపీని ఓడించి దేశాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రజ్ఞాపురం నర్సింహులు, కొన్నె సిద్దులు, మల్లేష్, రాజునాయక్, రామస్వామి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పంటలకు పరిహారం ఇవ్వాలి



మాట్లాడుతున్న మోకు కనకారెడ్డి

బచ్చన్నపేట: భూగర్భ జలాలు అడుగంటి నీరందక ఎండిన రైతుల పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి వారిని ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎండిన పంట ఎకరాకు రూ. 30 వేలు రైతులకు అందజేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సుంచు విజేందర్, రామగళ్ల అశోక్, బైరగోని బలరాం, తాడెం రాములు, పర్వతం నర్సింహులు, బాలరాజు, రాజు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీకి కృషి



మాట్లాడుతున్న సురేష్‌నాయక్

కొడకండ్ల: అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు రెట్టింపు ఓట్ల మెజార్టీ కోసం కృషి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ కోరారు. గురువారం లక్ష్మక్కపల్లి గ్రామంలో జంపాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పదేళ్ల పాటు అనేక కష్టనష్టాలకు ఓర్చుకొని పార్టీ శ్రేయస్సు కోసం పనిచేసిన వారికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి సముచిత స్థానం కల్పిస్తారని, పార్లమెంట్ ఎన్నికల్లోను ఇదే జోరును కొనసాగించి మండలం నుంచి భారీ మేజార్టీ ఎంపీ అభ్యర్థికి వచ్చేలా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు అంజయ్య, ఈదయ్య, తండ రమేష్, పర్శరాం, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

125 ఏళ్ల బాప్టిస్ట్ చర్చిని సందర్శించిన ఇందిర



కంచనపల్లి బాప్టిస్ట్ చర్చిలో సింగపురం ఇందిర, కాంగ్రెస్ నాయకులు

రఘునాథపల్లి: మండలంలోని కంచనపల్లిలో 125 ఏళ్ల బాప్టిస్ట్ చర్చిని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర గురువారం పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. చర్చి విశేషాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రమాదంలో గాయపడిన పాస్టర్ మైదం ప్రేమ్‌కుమార్‌ను ఇందిర పరామర్శించారు. ఆ తర్వాత మండల కేంద్రంలోని రషీద్ నివాసానికి సింగపురం ఇందిర చేరుకొని వారి కుటుంబ సభ్యులకు, ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మినరేందర్, కోళ్ల రవిగౌడ్, రంగోజు ఈశ్వరయ్య, పోరెడ్డి లక్ష్మి, శోభ, ప్రభాకర్, పృధ్వి, కొలిపాక మల్లేష్, పురుషోత్తం, వంగ రవితోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు విస్మరిస్తే చర్యలు



కారును తనిఖీ చేస్తున్న ఎస్సై, పోలీసులు

దేవరుప్పుల: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిబంధనలు విస్మరిస్తే చట్టపరమైన చర్యలు అనివార్యమని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం మండలంలోని జనగామ–సూర్యాపేట రహదారిలో పలు చోట్ల స్థానిక పోలీసులు, జీ కంపెనీ 39 వ బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ బలగాల ఆధ్వర్యంలో పలు వాహనాలు, ఆర్టీసీ బస్సులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున నిర్దేశిత నియమావాళి మేరకు తగు ఆధారాలతో డబ్బులను తీసుకెళ్లాలని, బహిరంగ సమావేశాలు, సభలకు ఎన్నికల అధికారులచే అనుమతులు తీసుకోవాలన్నారు. రోడ్డు నిబంధనలు విస్మరించకుండా వాహనదారులు తగు ధ్రువ పత్రాలు, హెల్మెట్ కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై ఎస్.చెన్నకేశవులు, హెచ్‌సీలు శ్రీనివాస్,సదయ్య,శ్యాం, సుందర్, సిబ్బంది అశోక్, భాస్కర్, యాకేష్ పాల్గొన్నారు.



వాహనాన్ని తనిఖీ చేస్తున్న సీఐ మహేందర్‌రెడ్డి

చిల్పూరు: కోడ్ ఉల్లంఘించి ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని ఎస్సై ముత్యం రాజేందర్ అన్నారు. మండలంలోని చిన్న పెండ్యాల గ్రామ సమీపంలో గురువారం సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కలిసి వాహనాలను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనాల్లో బంగారం, వెండి, విలువైన ఒకేతీరు వస్తువులు, ఎక్కువ మొత్తంలో డబ్బు ఏదైనా తీసుకెళ్తే దానికి సంబంధించిన రశీదులు, పూర్తి సమాచారం లేకుంటే వాటిని స్వాధీనం చేసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని అన్నారు.

స్ఫూర్తి ప్రదాత జ్యోతిరావు పూలే



స్టేషన్‌ఘన్‌పూర్: నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవేందర్ తదితరులు



రఘునాథపల్లి: నివాళులర్పిస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కైలాసం



జనగామ: కరెన్సీపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి ఆధ్వర్యంలో..

సాక్షి నెట్‌వర్క్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీన జన బాంధవుడు, సమ సమాజ స్థాపనలో భావితరాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని పలువురు వక్తలు అన్నారు. జిల్లా వ్యాప్తంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను వివిధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జనగామ: టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..



జనగామ: ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్, బీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో..



నర్మెట: బీజేపీ ఆధ్వర్యంలో..



బచ్చన్నపేటలో..



పాలకుర్తి: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

'బీజేపీ గెలుపు ఖాయం'



నర్మెట: సమ్మేళనానికి వెళ్తున్న బీజేపీ నాయకులు



బచ్చన్నపేట: మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

నర్మెట: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని మూడోసారీ మోదీ ప్రధాని జయకేతనం ఎగరవేస్తారని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు అన్నారు. యాదాద్రి భువనగిరిలో గురువారం నిర్వహించిన బీజేపీ బూత్ అధ్యక్షుల సమ్మేళనానికి బయలుదేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీతోనే దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తూ అగ్రదేశాల సరసన నిలిచిందన్నారు. ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేసి ఈ ఎన్నికల్లో బీజేపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. జిల్లా కార్యదర్శి సాక్యం అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులు కొన్నె రాజు, జహంగీర్, ధరావత్ నరేష్, మెతుకు సిద్దులు, శంకరయ్య, కొంరెళ్ళి, ప్రభాకర్, అంజనేయులు, నగేష్, కిరణ్, కృష్ణమూర్తి, సుధాకర్, సిద్దులు, శ్రీనివాస్, రంజిత్ తదితరులు ఉన్నారు.

బచ్చన్నపేట: దేశ ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ మూడోసారి పీఎం కావడం ఖాయమని బీజేపీ మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్‌రెడ్డి అన్నారు. భువనగిరిలో నిర్వహించిన సమ్మేళనానికి వెళ్తున్న నాయకుల వాహనాలకు ఆయన జెండా ఊపి ప్రారంభించారు. తరలివెళ్లిన వారిలో నాయకులు నవీన్, జలేందర్, రాములు, రాజు, ఎల్లయ్య, సత్యనారాయణ, ప్రణయ్‌తోపాటు తదితరులు ఉన్నారు.